# ఆదిలాబాద్ వార్త



అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

బుధవారం 16 ఆగస్టు 2023 | 8 పేజీలు


## నింగిలో రెపరెపలాడిన మువ్వెన్నెల జెండా





4లో...

-ప్రభుత్వ విప్, బాల్కసుమన్, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన వేడుకలు అంబరాన్ని అంటాయని ప్రభుత్వ విప్, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు బాల్క సుమన్ అన్నారు.

## మహనీయుల ప్రాణ త్యాగాల ఫలితమే

# స్వతంత్ర భారతం

వివరాలు 2లో..



జాతీయ పతాకాన్ని ఎగురవేసి గీతాలాపన చేస్తున్న మంత్రి, కలెక్టర్, ఎస్పీ,ఇతర అధికారులు



జాతీయ పతాకం ఎగురవేసి గీతాలాపన చేస్తున్న జిల్లాఎస్పీ, పోలీసు అధికారులు

*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్మల్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం ఆవరణలో జిల్లా ఎస్పీ సి.హెచ్. ప్రవీన్ కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం జిల్లా ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మన ఈ స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల వెనుక ఎంతో మంది పోరాటయోధుల త్యాగం దాగిఉన్నదని, వారి ప్రాణత్యాగాల వలనే మనమంరం ఈ రోజు స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్నామని, మనం కూడా మనవంతు బాధ్యతగా దేశసేవ కొరకు పాటుపడాలని, సిబ్బంది తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించి జిల్లా పోలీసు వ్యవస్థకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావడానికై కృషిచేయాలని సూచించారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఎన్టీఆర్ స్టేడియంలో కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర న్యాయ, అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖమంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మెన్ విజయలక్ష్మి, జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభాస్థలం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లాలోని ఎంపికచేసిన పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. మంత్రి చేతులమీదుగా జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేయడం జరిగింది.

2లో...

## రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో దేశంలోనే 1 సింగరేణి

2లో...

- త్వరలో కార్మికులకు రూ.700 కోట్ల లాభాల బోనస్
- చెల్లింపు సమిష్టిగా పరిశ్రమిస్తే సింగరేణికి మరో వందేళ్ల భవిష్యత్
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సంస్థ చైర్మన్, ఎండి ఎన్ శ్రీధర్



*నస్పూర్, ప్రభాతవార్త*

దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 200కు పైగా ప్రభుత్వ రంగ సంస్థల్లోకెల్లా అత్యద్భుత ప్రగతితో సింగరేణి సంస్థ పురోగమిస్తూ దేశ సేవకు అంకితమై పనిచేస్తుందని, ఇదే ఒరవడితో పనిచేస్తూ వచ్చే ఐదేళ్ళలో 12 కొత్త గనులు, 100మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, రూ.50వేల కోట్ల టర్నోవర్ సాధించే లక్ష్యంతో ముందుకుపోతుందని సంస్థ చైర్మన్, ఎండీ ఎన్.శ్రీధర్ అన్నారు.

## మెరిసిన త్రివర్ణ పతాకం

- కలెక్టరేట్‌లో 77వ స్వాతంత్ర్య వేడుకలు
- హాజరైన ప్రభుత్వ విప్ సుంకరి రాజు
- అలరించిన విద్యార్థుల నృత్యాలు

*కుమ్రం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త :*

77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జిల్లా కలెక్టరేట్ సమీకృత కార్యాలయం సముదాయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇట్టి వేడుకలకు ప్రభుత్వ విప్, తెలంగాణ రాష్ట్ర శాసన .....




2లో...

# రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో దేశంలోనే నెంబర్ వన్‌గా సింగరేణి

నస్పూర్, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** హైదరాబాద్ సింగరేణి భవన్‌లో మంగళవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతకాన్ని ఎగురవేసిన అనంతరం ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సారథ్యంలో గత 9 సంవత్సరాల్లో దేశంలోని ఏ ప్రభుత్వ రంగ సంస్థ సాధించని టర్నోవర్‌ను, లాభాలను గడించిందని అన్నారు. తెలంగాణ రాక పూరనం 2013-14లో కేవలం 419 కోట్ల రూపాయల లాభాలను మాత్రమే సాధించిన సింగరేణి గత ఏడాది 2,222 కోట్ల రూపాయల లాభాలను ఆర్జించిందన్నారు. అలాగే తెలంగాణ రాక ముందు సంవత్సరం కార్మికులకు 83 కోట్ల రూపాయలను లాభాల బోనస్‌గా చెల్లించగా, ఈ ఏడాది 700 కోట్ల రూపాయల లాభాల బోనస్‌ను త్వరలోనే కార్మికులకు చెల్లించబోతున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల శాసనసభలో సింగరేణి సంస్థ ప్రగతిని ప్రశంసించడమే కాక కార్మికులకు లాభాల బోనస్, దీపావళి బోనస్ కలిపి వెయ్యి కోట్ల రూపాయలను చెల్లిస్తున్నట్లు ప్రకటించారని, ఆయన ఆదేశానుసారం దసరా పండుగకు ముందే 700 కోట్ల రూపాయల లాభాల బోనస్‌ను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. దేశ ఇంధన అవసరాల రీత్యా నేడు ప్రైవేట్ కంపెనీలు కూడా బొగ్గు ఉత్పత్తిలోకి వస్తున్నాయని, రానున్న రెండు మూడేళ్లలో ప్రైవేట్ ఉత్పత్తి దారులతో గట్టి



పోటీని ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. పోటీ మార్కెట్‌లో నిలదొక్కుకోవాలంటే ఉత్పత్తి ఖర్చును తగ్గించుకోవాలని, పూర్తి పని గంటలు వినియోగిస్తూ ఉత్పాదకత పెంచుకోవాలని, నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సింగరేణి మనుగడను దృష్టిలో ఉంచుకొని వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా సింగరేణి సంస్థ నెలకొల్పిన 1200 మెగా వాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రం దేశవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న పవర్ ప్లాంట్లలో నెంబర్-1 స్థానంలో ఉందన్నారు. అదే ప్రాంగణంలో మరో 800 మెగావాట్ల ప్లాంట్‌ను కూడా త్వరలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుత 300 మెగావాట్ల సోలార్ పవర్‌కు అదనంగా మరో 240 మెగావాట్ల సామర్థ్యం గల ప్లాంట్లను మరో ఏడాదిలోగా ఏర్పాటు చేసి మొత్తం 540 మెగావాట్ల సోలార్ విద్యుత్‌ను ఉత్పత్తి చేయనున్నామని తెలిపారు. దీంతో సింగరేణి సంస్థ తన థర్మల్, సోలార్ ప్లాంట్ల నుండి 2,540 మెగావాట్ల విద్యుత్‌ను రాష్ట్రానికి అందించబోతుందన్నారు. అలాగే రానున్న ఐదేళ్లలో 12 కొత్త ప్రాజెక్ట్‌లు చేపటేటనందుకు ప్రణాళికలు సమర్పించామని, వీటిలో నాలుగు ప్రాజెక్ట్‌లను ఈ ఏడాది డిసెంబర్‌లో ప్రారంభించబోతున్నామన్నారు. 2029-30 నాటికి సింగరేణి వంద మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి మైలు రాయిని దాటుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కనుక ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది అంకిత భావంతో పనిచేస్తూ ఉత్పాదకత పెంచాలని, నాణ్యత పై శ్రద్ధ చూపాలన్నారు. -జీయం(కో ఆర్డినేషన్) ఎం.సురేష్‌తో పాటు మరో ముగ్గురికి సన్మానం గత మూడున్నర దశాబ్దాలుగా వివిధ ఏరియాల్లో జీయంగా పనిచేస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేసిన ప్రస్తుతం జనరల్ మేనేజర్(కో ఆర్డినేషన్) ఎం.సురేష్‌ను సంస్థ చైర్మన్, ఎండి ఎన్.శ్రీధర్ ఘనంగా సన్మానించారు. లైజన్ అండ్ ప్రొటోకాల్ ఆఫీసర్ ఎస్.హరినాథ్, ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగుల నుంచి డిప్యూటీ సూపరింటెండెంట్ కరుణశ్రీ, ఆఫీస్ అటెండెంట్ కొప్పుల సాయిబాబాను సంస్థ చైర్మన్, ఎండి ఎన్.శ్రీధర్ సన్మానించారు. ఈ కార్యక్ర మంలో అడ్వైజర్లు డి.ఎన్.ప్రసాద్ (మైనింగ్), సురేంద్ర పాండే(ఫారెస్ట్రీ), ఈడీ(కోల్ మూమెంట్) జె.అల్విన్, జీయం(కో ఆర్డినేషన్)ఎం.సురేష్, జీయం (మార్కెటింగ్) జి.దేవేందర్, అడ్వైజర్(లా) లక్ష్మణ్ రావు, సీఎంవోఏఐ జనరల్ సెక్రటరీ ఎన్‌వి.రాజశేఖర రావు, సేవా అధ్యక్షురాలు ఆశా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మెరిసిన త్రివర్ణ పతాకం

**కుమ్రం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త :**

**మొదటి పేజి తరువాయి :**మండలి సభ్యులు సుంకరి రాజు ముఖ్యఅతిథిగా హాజరై మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. అంతకు ముందు పోలీసుల గౌరవ వందనం స్వీకరించి మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం జిల్లా ప్రగతిపై ఆయన మాట్లాడుతూ అహింసను ఆయుధంగా మలుచుకొని దేశ స్వతంత్ర్యం సిద్ధించుటకు కారకులైన జాతిపిత దేశ ఉజ్వల భవిష్యత్తు పునర్నిర్మాణానికి రాజ్యాంగాన్ని నిర్మించి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జల్ జంగిల్ జమీన్ అనే నినాదంతో స్వయం పాలన ఆవశ్యతను ప్రపంచాన్ని చాటిన జిల్లా ముద్దు బిడ్డ కొమురం భీం లాంటి ఎందరో మహనీయులను స్మరించుకోవడం మన ధర్మం అని అన్నారు. ఆనాటి త్యాగమూర్తుల త్యాగఫలితమే మనకు స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిందన్నారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కృషి చేసినటువంటి అమరులందరికి జోహార్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజల్లోకి అందుబాటులో వచ్చాయన్నారు. అదే విధంగా ప్రత్యేక జిల్లా ఏర్పడిందన్నారు. దీంతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. ప్రతీ గ్రామ పంచాయతీ ఒక ట్రాక్టర్ నీటి ట్యాంకర్, ట్యాలీలు అందించి నిరంతరం పారిశుద్ధ పనులు చేపడుతున్నట్లు మరియు ప్రతీ రోజు తడి పొడి చెత్త సేకరించడం జరుగుతుందని అన్నారు. రైతు బంధు పథకం ద్వారా జిల్లాలో 2023-24 సంవత్సరం వానాకాంలో 1లక్ష 37 వేల808 పట్టేదారులకు 1,32,060 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో ఆన్‌లైన్‌లో నమోదు చేసి 1,09,642 మంది ఖాతాల్లో రూ. 132 కోట్ల 87 లక్షలు జయడం చేడయం జరిగిందన్నారు. దీంతో పాటు రైతు భీమా పథకంతో 378 మంది రైతు నామినీలకు రైతులు చనిపోయిన వారం రోజుల్లో ఒక్కొక్కరికి రూ. 5



లక్షల చొప్పున ఇచ్చినట్లు తెలియజేశారు. పీఎం కిసాన్ పథకం ద్వారా కూడా రైతుకలు లబ్ది చేకూరిందన్నారు. ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల ద్వారా 2022-23 ఆర్థిక సంవత్సరం జిల్లాకు 13 ఎకరాల్లో ఆయిల్ ఫాం తోటలో ఏర్పాటు భౌతిక లక్ష్యాన్ని కేటాయించగా నేటి వరకు 371.40 ఎకరాల విస్తీర్ణంలో ఎంపిక చేయబడిన 77 మంది రైతులకు ఆయిల్ ఫాం మొక్కలను వందశాతం రాయితీపై అందజేశారని అన్నారు. పేద ప్రజల కుటుంబాలను ఆదుకోవడానికి కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలను ప్రవేశపెట్టిన దీంతో ప్రజలకు లబ్ది చేరే విధంగా ప్రభుత్వం చేకూర్చిందన్నారు. 2022 ఆర్థిక సంవత్సరంలో 661 మంది లబ్దిదారులకు 1లక్ష116 రూపాయల చొప్పున మొత్తం రూ. 6,61,76,676 మంజూరు చేసినట్లు తెలిపారు. అదే విధంగా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెల పంపిణి చేశామని, ఇట్టి కార్యక్రమాన్ని రెండు విడుతల్లో 28 కోట్ల 9లక్షల 25 వేల విలువ గల 2245యూనిట్లను లబ్దిదారులకు పంపిణి చేసినట్లు తెలిపారు. జిల్లాలో హరితహారం కార్యక్రమంలో భాగంగా అటవీ ప్రాంతంలో 35,466 లక్షల మొక్కలు నాటామని ఇప్పటి వరకు 66 శాతం అటవీ పునరుద్ధరణ కార్యకలాపాలను పూర్తి చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. ఆసిఫాబాద్ మండలంలోని గుండి వంతెన పనులకు గాను ఎనిమిది కోట్ల 50 లక్షలు మంజూరు కాగా ఇప్పటి వరకు రూ. 3 కోట్ల 90 లక్షల ఖర్చు చేయబడి అభివృద్ధిలో ఉందన్నారు. మన ఊరు మన బడి పథకంలో 113 పాఠశాల గాను రూ. 34 కోట్ల 75 లక్షల 99 వేలు మంజూరు కాగా పది పనులు మాత్రమే పూర్తయినట్లు మిగతావి అభివృద్ధి దశలో ఉన్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో 1223 రెండు పడకల గదుల ఇల్లు మంజూరు కాగా565 ఇండ్లకు అగ్రిమెంటన అయినట్లు అలాగే 21 ఇండ్లు పూర్త అయినట్లు 318 ఇండ్లు వివిధ స్థాయిలో ఉన్నట్లు పేర్కొన్నారు. ఆసరా పింఛన్ పథకంలో భాగంగా జిల్లాలో 56వేల182 మంది లబ్దిదారులకు 12కోట్ల 62లక్షల13వేల రూపాయలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇంటించి మంచి నీరు అందేలా అందించే దృఢ సంకల్పంతో మిషన్ భగీరథ ఏర్పాటు చేసినట్లు దీంతో ప్రతీ ఇంటికి శుద్ధమైన నీరు వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. అలాగే దళిత బంధు ఆధ్వర్యంలో 77 మంది సిర్పూర్ నియోజకవర్గానికి వంద మందిని మొత్తం జిల్లా వ్యాప్తంగా 177 మందిని ఎంపిక చేసినట్లు వారిక 17 కోట్ల 70 లక్షల రూపాయలను వారి ఖాతాల్లో జమచేయడం జరిగిందన్నారు. గృహలక్ష్మి పథకం ద్వారా 100 శాతం సబ్సీడితో ప్రతీ ఇంటికి 3 లక్షలు మంజూరు చేయడానికి ఈ పథకం ప్రారంభించడం జరిగిందన్నారు. అనంతరం స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కలెక్టరేట్‌లో ఆయా పాఠశాలల విద్యార్థులు నృత్య ప్రదర్శ చేశ్మారు. దేశభక్తి గీతాన్ని ఆలపించారు. వీరు చేసిన నృత్యాలు పలువురికి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, జడ్పి చైర్‌పర్సన్ కోవలక్ష్మి, జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్, అడిషనల్ ఎస్పీ అచ్చేశ్వర్‌రావు, అదనపు కలెక్టర్ వేణు, దీపక్ తివారి, ఆర్డీవోలు కదం సురేష్, రాజేశం, జడ్పీటిసి అరిగెల నాగేశ్వర్‌రావు, ఆసిఫాబాద్ ఎంపీపీ అరిగెల మల్లికార్జున్, వివిధ మండలాలకు చెందిన జడ్పీటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు, జిల్లా అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల ప్రాణ త్యాగాల ఫలితమే
# స్వతంత్ర భారతం

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి :**ఈ కార్యక్రమంలో భాగంగా అనేక విభాగాల వారు ప్రదర్శించిన శకటాలు మంత్రి సందర్శించారు. పోలీసుశాఖ తరపున శకటాలను ప్రదర్శించారు. పోలీసుశాఖ ప్రదర్శించిన శకటాలు మొదటిస్థానంలో నిలిచినందుకు మంత్రి ఎస్పీకి, పోలీసు అధికారులకు ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వీరన్న, అదనపు ఎస్పి(ఏఆర్) వెంకటేశ్వర్లు, భైంసా ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్, నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి, డిసిఆర్బి డిఎస్పీ రవీంధర్‌రెడ్డి, రంనిరాజన్, ఆర్ఎస్ఐలు, డిపిఓ సిబ్బంది, ఎస్బి సిబ్బంది, డిసిఆర్‌బి సిబ్బంది, ఐటికోర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర
# దినోత్సవ వేడుకలు

కడెం, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంతో పాటు మండల పరిషత్ కార్యాలయం మండల అన్నిశాఖల ప్రభుత్వ కార్యాలయాలు గ్రామపంచాయతీ కార్యాలయాలలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రాజేశ్వరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండలంలోని ఆయా శాఖల కార్యాలయాల్లో ఆయా అధికారులు ప్రజాప్రతినిధులు జాతీయ పథాకాలను ఎగురవేసి మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. మహనీయుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు , అధికారులు, నాయకులు ప్రజలు, పాల్గొన్నారు.

**నిరుపేద విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేత**

కడెం మండలంం మాసాయిపేట్ గ్రామంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి పేద విద్యార్థులకు యువ ఆదర్శ యూత్ వెల్ఫేర్ సొసైటి వారు నోట్‌బుక్స్ అందజేశారు. ఏదుల రాములు, పిట్ల వెంకటేష్, దుర్గం వినోద్, గ్రామ సర్పంచ్ రాముగౌడ్, పంజల నర్సయ్య, బుర్ర లింగాగౌడ్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలి

కడెం, ప్రభాతవార్త :



గత ఏప్రిల్ మాసంలో కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న వివిధ పంటలకు నష్టపరిహారం చెల్లించాలని కడెం మండల రైతులు కోరుతున్నారు. మంగళవారం కడెం మండలం ధర్మాజిపేట్ గ్రామంలో రైతులు సమావేశమై మాట్లాడారు. గత నెలలో గాలివానతో కూడిన అకాల వర్షాలకు దర్మాజిపేట్‌తో పాటు మండలంలోని వివిధ గ్రామల్లో వరిమొక్కజొన్న, నువ్వులు, మామిడి తోటలు వివిధ పంటలకు భారీ నష్టం వాటిల్లింది. అప్పుడు అధికారులు వచ్చి సర్వేలు చేసి నష్టపరిహారం అందిస్తామని చెప్పి దాదాపు 5 నెలలు గడుస్తున్న ఇప్పటికి ఏ ఒక్క రైతుకు కూడా నష్టపరిహారం అందించకపోవడంతో రైతులు ఆర్థికంగా తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా అప్పుడు సర్వేచేసి నష్టపరిహారం అంచనావేసి వాటికి నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని రైతులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో బాదిత రైతులు మంతెన అశోక్, కోట లింగం, బొల్లవేని కొమురయ్య, గర్గుల లక్ష్మణ్, ఎల్లయ్య, మల్లేష్, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**ఖానాపూర్, ప్రభాతవార్త :**

స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఖానాపూర్ మండలంలో ఘనంగా జరిగాయి. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే ఆజ్మీర రేఖా శ్యామ్ నాయక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెరాసా పార్టీ మండల విద్యానగర్ యూత్ పట్టణ శాఖల ఆధ్వర్యంలో, శాంతినగర్, మార్కెట్ ఆఫీసు, ఆత్మ కమిటి, నూతన డబెల్‌బెడ్‌రూమ్ ఇండ్ల కాలనీ, అంబేద్కర్ విగ్రహం వద్ద, ఎంపిడివో, మున్సిపల్, ఎమ్మార్వో కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఇటీవల ఖానాపూర్‌కి నూతనంగా వచ్చిన ఎమ్మార్వోకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదికారులు, నాయకులు




పాల్గొన్నారు.

**- అనాదలకు దుప్పట్లు పంపిణీ...**

భుక్యా జాన్సన్ నాయక్ యువసేన ఆధ్వర్యంలో మస్కాపూర్‌లో ఏర్పాటుచేసిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి జాతీయ జెండా ఎగురవేసి నాయకులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. పట్టణం లోని ఓ పాఠశాలలో అనాధ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. జాన్సన్ యువసేన సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

**- బైక్‌ర్యాలీలో పాల్గొన్న రాథోడ్ రమేష్...**

ఖానాపూర్ నియోజకవర్గంలో ఏర్పాటుచేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రమేష్ రాథోడ్ పాల్గొన్నారు. యువకులతో భారీ బైక్‌ర్యాలీలో మాజీ ఎంపి ఖానాపూర్ అసెంబ్లీ బీజేపీ నేత రమేష్ రాథోడ్, బుల్లెట్ బైక్‌పై పట్టణ వీధులగుండా వెళ్లారు. ఖానాపూర్ బీజేపీ కార్యా లయంలో పట్టణంలోని తెలంగాణ చౌక్‌లలో జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. బీజేపీ శ్రేణులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు.

## రక్తదాన శిభిరాన్ని ప్రారంభించిన మక్కూర్ సతీష్

**సారంగాపూర్, ప్రభాతవార్త : తదల**



రక్తదానం చేయడం వల్ల ఓ ప్రాణాన్ని కాపాడడమే కాకుండా ఓ కుటుంబాన్ని సంతోషపెట్టిన వారమవుతామని అడెల్లి లయన్స్‌క్లబ్ అధ్యక్షులు మక్కూర్ సతీస్ అన్నారు. లయన్స్‌క్లబ్, నిర్మల్ ఏరియా ఆసుపత్రి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం అడెల్లి గ్రామంలో ఆగష్టు 15 ను పురస్కరించుకుని లయన్స్ యూత్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిభిరాన్ని సర్పంచ్ సుచరిత రాజేశ్వర్, పార్టీ కన్వీనర్ మాధవరావు దండు సాయన్న, పిల్లి నాగయ్య, లక్ష్మినారాయణ, లయన్స్ సభ్యులు ప్రారంభించారు. నిర్మల్ బ్లడ్ బ్యాంక్ వారి రాకేష్, రమణ, రవి సహకారంతో రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. ఈ శిభిరాన్ని ప్రారంభించి, లయన్స్ యూత్ సభ్యులు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ మూడు నెలలకోసారి రక్తదానం చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం పొందగలరని అన్నారు. అనంతరం 40 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాకునూర్ లక్ష్మణ్, గార్దాస్ ప్రవీన్, యాటకళ్ల రాము, బామనపెల్లి సురేష్, తుమ్మ వెంకటేష్, బామనపల్లి గణేష్, పిల్లి నిఖిల్, పఠాని రాజు, గార్దాస్ లక్ష్మణ్, కమ్మంపెల్లి లక్ష్మణ్, గార్దాస్ రాము, గార్దాస్ ప్రశాంత్, తాండ్ర అనిల్, తుమ్మ సాయికుమార్, మాకునూర్ రగదీశ్వర్, కమ్మంపెల్లి సాయన్న, చరణ్, శ్రీకాంత్, రవి, సాయితరుణ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై ఉద్యోగం సాధించిన సుహాసినికి సన్మానం

**ముధోల్, ప్రభాతవార్త :**



ముధోల్ మండలంలోని రువ్వి గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో గ్రామానికి చెందిన సుహాసిని ఇటీవల ప్రకటించిన ఎస్సై ఫలితాల్లో ఎంపికయ్యారు. మంగళవారం సర్పంచ్ సూదుల లాలాబాయి రాజన్న ఆధ్వర్యంలో గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించి, తల్లితండ్రులు వ్యవసాయ కూలీ పనులు చేస్తూ కూతురిని చదివించడం జరిగిందని తెలిపారు. పేదరికాన్ని జయించి ఎస్సై ఉద్యోగం సాధించిందని, కృషి ఉంటే ఏదైనా సాధ్యమే అని నిరూపించిందని కొనియాడారు. యువతకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గంగాధర్, బీఆర్ఎస్ నాయకులు సూదుల గౌతమ్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు,పాల్గొన్నారు.

## సేవలు మెచ్చి... పురస్కారం అందించి

**పెంబి, ప్రభాతవార్త :**



ప్రభుత్వ ఉద్యోగ సేవలు చాలా మంది చేస్తారు కానీ నిత్యం ప్రజలతో ఉత్తమంగా మెదులుకుని మెరుగైన సేవలు చేస్తూ అటు ప్రభుత్వం నుంచి, ఇటు ప్రజల నుంచి ప్రశంసలు అందుకునే వారు కొందరే ఉంటారు. ఇదే జాబితాలో పెంబి మండలం ఇటిక్యాల గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారిగా విధులు నిర్వహించే రాజ్‌కుమార్ ఒకరు. ఈ యేడాది నిర్మల్ జిల్లా కేంద్రంలో ఎన్టీఆర్ మినీస్టేడియంలో పెంబి మండలంలోని ఇటిక్యాల వ్యవసాయ విస్తరణ అధికారి రాజ్‌కుమార్ వ్యవసాయశాఖ తరపున కలెక్టర్ వరుణ్‌రెడ్డి, మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిల చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసాపత్రం అందుకున్నారు. కాగా గతంలో 2019లో జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన ప్రశాంత్ నుంచి తదనంతరం ముషారఫ్ అలీ ఫారూఖీ నుంచి, ఇప్పుడు ప్రస్తుత కలెక్టర్ వరుణ్‌రెడ్డిల నుంచి ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసలు అందుకున్నారు. నిర్మల్ జిల్లాలో పనిచేసిన ముగ్గురు వరుస కలెక్టర్ల నుంచి ప్రశంసలు అందుకున్న వ్యవసాయశాఖ ఉద్యోగిగా గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల రైతులు, నాయకులు, సహచర ఉద్యోగులు, ఏఈవో రాజ్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో రైతులకు మరింత మెరుగైన సేవలు అందించడానికి కృషిచేస్తానని ఆనందం వ్యక్తం చేశారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమాలు

**నిర్మల్, ప్రభాతవార్త :**



నిర్మల్ జిల్లా కేంద్రంలోని పలు మండలాల్లో అన్ని గ్రామాల్లో నిన్న స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. లక్ష్మణచాంద మండలంలోని పీచర గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను చిన్నారులు జాతీయ నాయకుల వేషధారణలో అలరించారు. చిన్నారులు భారతమాత తెలంగాణతల్లి, ఇతర నాయకుల వేషధారణలతో ఊరేగింపు మొదలుకొని జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుర్రి లత, భూమేష్, ఎంపిటిసి తిప్పని రాజేశ్వర్, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు యూత్ సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**



నిర్మల్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం రోజు ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంతో పాటు క్యాంపు కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మినీ ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహానికి, గాంధీపార్క్‌లో మహాత్ముని విగ్రహానికి, మహమ్మద్ అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు దేశ స్వాతంత్రం కోసం చేసిన సేవలను కొనియాడారు. దేశ ప్రజలకు స్వాతంత్ర్య ఫలాలను అందించాలని లక్షలాది కాంగ్రెస్ శ్రేణులు ప్రాణత్యాగాలు చేశారని గుర్తుచేశారు. దేశ నిర్మాణంలో కాంగ్రెస్ పాత్ర ఎంతో ఉందని అన్నారు. దేశం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్లూరి మల్లారెడ్డి, దశరథ రాజేశ్వర్, ఎంబడి రాజేశ్వర్, వాజిద్ అహ్మద్, అజహర్, జునైత్, చిన్ను, మతిన్, సబాకలీం, ఖీజర్, జయంత్ పటేల్, కొట్టె శేఖర్, కొంతం గణేష్, గంగోని భూరజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ముధోల్, ప్రభాతవార్త :**



ముధోల్ మండల కేంద్రంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మహమ్మద్ అతిక్ ఉద్దీన్, పోలీస్‌స్టేషన్‌లో సీఐ వినోద్‌రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఆయేషా అఫ్రోజ్‌ఖాన్, గ్రామపంచాయతీ కారఆ్యలయంలో సర్పంచ్ వెంకటాపూర్ రాజేంధర్, వ్యవసాయ పరిశోధన స్థానంలో డా.నర్సయ్య, మండల విద్యాధికారి కార్యాలయంలో ఎంఈవో మైసాజి, ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరిండెంట్ డా.విజయానంద్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కైసర్ పాషా, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏవో భాస్కర్ నాయక్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సూర్యదాస్, సరస్వతి మండల సమాఖ్య కార్యాలయం, తదితర కార్యాలయాల వద్ద ఆయాశాఖల అధికారులు, జాతీయ జెండాలను ఎగురవేశారు. మండలంలోని ఆయా గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు, కార్యదర్శులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఆయా పార్టీల మండల అధ్యక్షులు ఆయా పార్టీల కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. అలాగే ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్‌క్లబ్‌లో జాతీయ జెండాను ఎగురవేశారు. మండల కేంద్రంలోని ప్రైవేటు పాఠశాల రబీంద్రా హైస్కూల్, శ్రీ సరస్వతి శిశుమందిర్, లిటిల్ ఫ్లవర్ తదితర పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్లు జాతీయ జెండా ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర పురోభివృద్ధిలో సింగరేణి పాత్ర కీలకం

**-శ్రీరాంపూర్ జియం బి.సంజీవ రెడ్డి**
**-ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

నస్పూర్, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర పురోభివృద్ధి సింగరేణి పాత్ర కీలకమైనదని శ్రీరాంపూర్ జీయం బి.సంజీవ రెడ్డి అన్నారు. శ్రీరాంపూర్ ఏరియా జీయం కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర్య దానోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి శ్రీరాంపూర్ ఏరియా సేవా అధ్యక్షురాలు రాధాకుమారి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. జీయం బి.సంజీవ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సిద్ధించడానికి ఎంతో మంది మహోన్నత వ్యక్తుల కృషి ఉందని, వారిని స్మరించుకోవడం మన అందరి బాధ్యత అని అన్నారు. భారతదేశానికి స్వాతంంత్ర్యం సిద్ధించే 76 సంవత్సరాలు పూర్తి చేసుకున్న





సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్ ఆదేశాల మేరకు గత సంవత్సరం నుండి ఆజాదీకా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో ఉద్యోగాలు, విద్యార్థులను భాగస్వాములు కావాలని, రక్షణతో కూడిన స్వచ్ఛత పక్వాడాలో భాగంగా శ్రీరాంపూర్ ఏరియాకు సింగరేణి వ్యాప్తంగా వరుసగా రెండోసారి మొదటి బహుమతి రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియాలో మొదటి బహుమతి పొందిన ఆర్కే-5 గని, రెండవ బహుమతి పొందిన సివిల్ డిపార్ట్‌మెంట్ 3వ బహుమతి పొందిన శ్రీరాంపూర్ ఓసీపీ అధికారులు, ఉద్యోగులు, వివిధ గనులు, విభాగాలకు కన్సోలేషన్ బహుమతులను జనరల్ మేనేజర్ అందజేశారు. ఈ వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్ర మాలు చూపరులను ఆకట్టు కున్నాయి. ఈ వేడుకల్లో అధికారుల సంఘం సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ అపెక్స్ ఏవీ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షులు అబ్దుల్ ఖదీర్, ఎస్వోటు జీయం కె.రఘుకుమార్, ఇందారం ఓసీపీ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్, శ్రీరాంపూర్ ఓసీపీ ప్రాజెక్ట్ ఆఫీసర్ పురుషోత్తమ రెడ్డి, ఆర్కే-7 గ్రూప్ ఏజెంట్ రాముడు, ఇంచార్జ్ ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, డీజీయంలు పి.అరవింద రావు, చిరంజీవులు, డివి రావు, ఏరియా రక్షణ అధికారి శ్రీధర్ రావు, కార్మిక సంఘాల నాయకులు, అన్ని విభాగాల అధిపతులు, అన్ని గనుల మేనేజర్లు, సంక్షేమఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలు

మందమర్రి, ప్రభాతవార్త

మంద మర్రి జియం కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.మోహన్ రెడ్డి, మందమర్రి సేవాసమితి అధ్యక్షురాలు జి.యశోద మోహన్ రెడ్డి హాజరైనారు కార్యక్రమంలో భాగంగా ముందుగా గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి, జియం జాతీయ పతాకాన్ని ఆవిష్క రించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. భారతీయులుగా మనం ఎంతో గర్వపడే విధంగా నేడు భారతదేశం ప్రపంచ దేశాలలో ప్రముఖ స్థానాన్ని ఆక్రమించిందని అన్నారు. మన సింగరేణి సంస్థ కూడా ఇంత వరకు అనేక ఒడిదుడుకులు అధిగమించి ఇప్పుడు స్థిరత్వంతో ముందుకు అడుగు వేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత గత ఎనిమిది ఏళ్ల కాలంలో దేశంలోని ఇతర బొగ్గు కంపెనీల కన్నా మిన్నగా వృద్ధిని సాధిస్తూ మహారత్న కంపెనీలకు దీటుగా నిలుస్తుందని అన్నారు. అదేవిధంగా మన మందమర్రిలో గత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 2022 నుండి మార్చి 2023 వరకు మందమర్రి ఏరియా ఉత్పత్తి లక్ష్యం 54.50 లక్షల టన్నులు కాగా 43.51 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 80% ఉత్పత్తిని సాధించామని అన్నారు. అలాగే సంక్షేమ కార్యక్రమంలో భాగంగా ఉద్యోగుల భార్యా పిల్లలకు మందమర్రి చుట్టుప్రక్కల గల భూని ర్వాసితుల మహిళలకు సింగరేణి సేవా సంస్థ ద్వారా వృత్తి శిక్షణ కోర్సులను నేర్పిస్తున్నామని తెలియజేశారు. అనంతరం ఏరియాలో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేసిన 15 మంది వివిధ గనులకు చెందిన ఉద్యోగులను వారి కుటుంబ సభ్యులను ఘనంగా సత్కరించారు. అనంతరం సింగరేణి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు చేసిన కళా ప్రదర్శనలు



పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జియం రాజేశ్వర్ ర ఎడ్డి, టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు మేడిపల్లి సంపత్, ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ సత్యనారాయణ సిఎంఓఏఐ అధ్యక్షుడు పైడిశ్వర్, పిఎం. శ్యాంసుందర్, పార్వతి రాజిరెడ్డి, హెచ్ఎంఎస్ వైస్ ప్రెసిడెంట్, దేవి భూమయ్య ఐఎన్టిఈసి వైస్ ప్రెసిడెంటన, ఎస్ వెంకట్ స్వామి సిఐటియు బ్రాంచ్ సెక్రటరీ, జివై ప్రదీప్ కుమార్, బిఎంఎస్ ఏరియా సెక్రటరీ, మందమర్రి ఏరియా ఉన్నతాధికారులు అన్ని గనుల సంక్షేమ అధికారులు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# నింగిలో రెపరెపలాడిన మువ్వెన్నెల జెండా

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :**77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన వేడుకలు అంబరాన్ని అంటాయని ప్రభుత్వ విప్, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు బాల్క సుమన్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్లు బి.రాహుల్, సబావత్ మోతిలాల్, జిల్లా పరిసత్ చైర్మన్ నల్లాల భాగ్యలక్ష్మి, మంచిర్యాల, బెల్లంపల్లి నియోజకవర్గాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, దుర్గం చిన్నయ్యలతో కలిసి పాల్గొన్నారు. ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రత్యేక వాహనంలో పరేడ్ గ్రౌండ్‌లో పర్యటించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లాలో ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల సంబంధించిన ప్రగతి నివేదికతో సందేశాన్ని అందించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులను ఈ సందర్భంగా సత్కరించారు. అటవీ, వ్యవసాయ, ఉద్యానవన, పట్టుపరిశ్ర, మత్స్య, పశుసంవర్ధక, మిషన్ భగీరథ, గ్రామీణ నీటి పారుదల, పంచాయతీ, వైద్య-ఆరోగ్య, ఆబ్కారీ, అగ్నిమాపక, రోడ్లు-భవనాలు, రెండు పడక డదుల ఇండ్లు, పంచాయతీరాజ్, విద్య, ఇంటర్మీడియట్ విద్య, పరిశ్రమలు, సింగరేణి, క్రీడా-యువజన సర్వీసులు, సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఆయా శాఖల పరిధిలో చేపట్టిన అభివీద్ధి సంక్షేమ కార్యక్రమాలపై శఖటాల ప్రదర్శన



నిర్వహించారు. జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులచే జాతీయ భావం పెంపొందేలా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరీని అలరించాయి. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఆలపించిన గీతం ఆహుతులను అలరించింది. విధి నిర్వహణలో అహర్నిశలు శ్రమించి ఉత్తమ సేవలు అందించిన వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ వివిధ విభాగాలు,పోలీసు శాఖ అధికారులు, సిబ్బందితో పాటు సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో జిల్లా విద్యార్థులు సృష్టించిన ఆవిష్కరణలు మోటారుతో నడిచే సైకిల్, ప్రొజెక్టర్లను పరిశీలించారు. అటవీ, సంక్షేమ, వ్యవసాయ ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్య, మహిళ, శిశు, వయోవృద్దుల, దివ్యాంగుల, గ్రామీణాభివృద్ధి, విద్య, ఆబ్కారీ, పోలీసు శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలలో లబ్ది పొందిన లబ్దిదారులకు మంజూరైన పథకం ఫలాలు అందజేశారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహిళల ఆర్తిక స్వావలంబన దిశగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు 30 కోట్ల రూపాయల చెక్కును అందజేశారు. ఉదయం 9.30గంటలకు జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్లు బి.రాహుల్, సబావత్ మోతిలాల్ , అన్ని శాఖల జిల్ల అధికారులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగం రూపకర్త డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాలల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# మంచిర్యాల వార్త

## పూలే చౌరస్తాలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

మంచిర్యాల, ప్రభాతవార్త



తెలంగాణ బీసీ జాగృతి ఆధ్వర్యంలో పూలే చౌరస్తా(బెల్లంపల్లి చౌరస్తా) స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన మున్సిపల్ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్ జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ జాగృతి జిల్లా అధ్యక్షులు నరేడ్ల శ్రీనివాస్, మంచిర్యాల పట్టణంలోని బీసీ వాదులు బీసీ కుల రాజకీయ విద్యార్థి సంఘాల నాయకులతో పాటుగా తెలంగాణ బీసీ జాగృతి జిల్లా నాయకులు పట్టణ కమిటీ నాయకులు స్థానిక కౌన్సిలర్ మినాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్ మాట్లాడుతూ బెల్లంపల్లి చౌరస్తాలో మహాత్మ జ్యోతి బాపూలే దంపతుల విగ్రహాలను పెట్టాలని లేని యెడల అన్ని బీసీ సంఘాలతో కలిపి పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని డిమాండ్ చేశారు.

## దేవుని గూడా పంచాయతీ కార్యదర్శికి ప్రశంస పత్రం

జన్నారం, ప్రభాతవార్త


పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ దేవుని గుడెం గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషి చేసిన సరితకు ప్రశంసా పత్రం అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ప్రతిభను కనబర్చిన దేవుని గూడ గ్రామ పంచాయతీ కార్యదర్శి సరితకు గౌరవ విప్ బాల్క సుమన్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రశంసా పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ప్రశంస పత్రాన్ని జిల్లా కలెక్టర్, ప్రభుత్వ విప్ చేతుల మీదుగా అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.

# కొమురం భీం ప్రాజెక్టు పగుళ్లకు మరమ్మతు చేపట్టాలి

... బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు

డాక్టర్ రూప్నార్ రమేష్

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త : కొమురం భీం ప్రాజెక్టు పగుళ్లకు వెంటనే మరమ్మతులు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రమేష్ అన్నారు. మంగళవారం బీసి సంక్షేమ సంఘం నాయకులతో కలిసి ప్రాజెక్టు పరిసర ప్రాంతాలను పగుళ్లను క్షుణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అతిపెద్ద నీటి ప్రాజెక్టు అయిన కొమురం భీం ప్రాజెక్టుని ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అధికారుల నిర్లక్ష్యం కారణంగానే సమస్య తీవ్రంగా మారిందని ఆరోపించారు. ఒకవేళ పగుళ్లు ఎక్కువై ప్రాజెక్టుకి గండి పడితే పెద్ద ఎత్తున ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే జరిగితే చుట్టుపక్కల ఉన్నటువంటి నవేగుడ, కిరిడి, ఘాట్ జన్గాం, తేజపూర్, పరిసర గ్రామాలు నీటా మునిగే అవకాశం ఉందని తెలిపారు. పగుళ్లపై తర్పిన్ కవర్లు కప్పిపై పై మెరుగులు వద్దని ప్రాణాలతో చెలగాలం చేయకుండా వెంటనే పకడ్బందీగా మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన



కార్యదర్శి గాజుల జక్కయ్య,ప్రచార కార్యదర్శి మిట్ట తిరుపతి, బీసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆడివపు ప్రణయ్ కుమార్, మాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు నగోషే శంకర్ పటేల్, బీసి యువజన సంఘం ఆసిఫాబాద్ డివిజన్ అధ్యక్షుడు బొట్టుపల్లి ప్రశాంత్, బీసి సంక్షేమ సంఘం ఆసిఫాబాద్ మండల అధ్యక్షులు సిరికొండ సాయికృష్ణ, నాయకులు జమీ, మజ్జు, తదితరులు ఉన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త : కాగజ్‌నగర్ మండలంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీపాల్‌రెడ్డి, ఎంపీడీఓ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చీపిరిశెట్టి శంకర్, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏడీఏ మనోహర్, చింతగూడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఆత్రం, కోయవాగు గ్రామ పంచాయతీలో సర్పంచ్ చింతపురి లక్ష్మి ఈస్‌గాం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మల్లేష్, వంజిరి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ముంజం రమేష్, చింతగూడ రైతు వేదికలో ఏఈఓ యువరాణి, పశువైద్యశాలలో పశువైద్యాధికారి డాక్టర్ విజయ్‌కుమార్‌తో పాటు ఆయా గ్రామాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.



ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ గౌరీ శంకర్, జిల్లా కోఆప్షన్ సభ్యులు సిద్ధిక్, మండల కోఆప్షన్ సభ్యులు మహబూబ్ ఖాన్, కార్యా లయ సిబ్బంది, వ్యవసాయశాఖ కార్యాలయంలో మండల వ్యవ సాయాధికారి రామకృష్ణ, చింత గూడ గ్రామ పంచాయతీ కార్యా లయంలో పంచాయతీ కార్యదర్శి కుమ్మరి హరీష్, మాజీ ఎంపీటీసీ నికూరె నాగేందర్, కోయవాగు గ్రామ పంచాయతీ కార్యాలయంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు సిద్దిక్, మండల కోఆప్షన్ సభ్యులు మహబూబ్‌ఖాన్, నాయకులు కలీం, తెలంగాణ రాష్ట్ర మాలీ సంక్షేమ సంఘం అధ్యక్షులు లెండుగురె శ్యామ్‌రావు, వార్డు సభ్యులు, నాయకులు,గ్రామస్థులు, పశువైద్యాశాలలో వెటర్నరి అసిస్టెంట్ శైలేందర్, ఓఎస్ సాయిలు,జాఫర్, గోపాల మిత్రలు జమీర్,దేటి రమేష్‌బాబు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

చింతలమానేపల్లి, ప్రభాతవార్త :



మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగరాజుగౌడ్, ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంఎపీ దుబ్బుల నానయ్య, జడ్పీటిసి హైస్కూల్‌లో హెచ్‌ఎం దేవాజి, పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి సుధాకర్‌రెడ్డి, స్థానిక పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐ వెంకటేష్, కేతిని గిరిజన ఆశ్రమ పాఠశాలలో హెచ్‌ఎం కన్నయ్య, స్థానిక ఐకేపి కార్యాలయంలో ఏపీఎం తిరుపతి, కేజీబీవీ పాఠశాలలో ఇంచార్జి ఎస్‌ఓ శ్రీదేవి, పద్మశాలీ సంఘం మండల కమిటి ఆధ్వర్యంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు బూర్ల నరేష్, ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో బాల దారపు రాజన్న, గాయత్రి విద్యాలయంలో పాఠశాల కరెస్పాండెంట్ దందిరే శ్రీధర్, కాపు సంఘం మండల కమిటి ఆధ్వర్యంలో అధ్యక్షులు రాజన్న, ఆయా గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యనారాయణ గౌడ్, కో ఆప్షన్ సభ్యుడు నాజీమ్ హుస్సేన్, ఏపీఓ గోవర్ధన్ సింగ్, తొబిరె మారుతి, శ్రీను, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

... సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప



**కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :** క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలని, క్రీడల వల్ల క్రీడాకారుల్లో స్నేహభావాన్ని పెంపొందిస్తాయని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. కాగజ్‌నగర్ మండలంలోని విలేజ్ నంబర్-12 రాంనగర్‌లో నిర్వహించిన స్వామి వివేకానంద స్పోర్ట్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫుట్‌బాల్ ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావుతో కలిసి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయన్నారు. క్రీడల్లో గెలుపొటములూ సహజమని అన్నారు. ఫుట్‌బాల్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో విజేత ఈస్‌గాం మార్కెట్ టీమ్ 41,000 రూపాయలు, రన్నరప్ గుండపల్లి నంబర్ 1 టీమ్‌కు కూ 21,016 రూపాయలు, మూడ స్థానం విజేత నంబర్-13 టీమ్‌కు 11,013 రూపాయలు అందజేశారు. బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఎంపిటిసి అమిత్ దాస్, రాకేష్ మిస్త్రీ, సపన్ మండల్, రతిన్ మండల్, అమిత్ సర్కార్, క్రీడా నిర్వాహకులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

## పార్థివదేహానికి నివాళులర్పించిన జిల్లా జడ్పీ వైస్ చైర్మన్

కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ మండలం చింతగూడ గ్రామానికి చెందిన పిరిసింగుల ఆత్మారాం కుమారుడు పిరిసింగుల తిరుమల్ (ఐకేపి సీసీ) మృతిచెందడంతో విషయం తెలుసుకున్న కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు వారి ఇంటికి వెళ్లి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢసానుభూతి తెలిపారు. పిరిసింగుల తిరుమల్ మృతిచెందడం బాధాకరమని వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. జడ్పీ వైస్ చైర్మన్ వెంట మండల కో ఆప్షన్ సభ్యులు మహబూబ్‌ఖాన్, చింతగూడ సర్పంచ్ ఆత్రం సంజీవ్, మాజీ ఎంపిటిసి నికూరె నాగేందర్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

## ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కెరమెరి, ప్రభాతవార్త :



కెరమెరి మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో 77వ స్వాతంత్ర్య దనిఓత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సమీర్ అహ్మద్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పెందూర్ మోతిరాం, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ విజయ్‌కుమార్, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ సుధాకర్, ఫారెస్టు రేంజ్ కార్యాలయంలో ఎఫ్ఆర్ఓ మధురుద్దీన్, వ్యవసాయ కార్యాలయంలో ఏవో గోపికాంత్, జిల్లా పరిషత్ పాఠశాలలో నోడల్ అధికారి ఆడె ప్రకాష్, జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

సిర్పూర్(టి), ప్రభాతవార్త :

సిర్పూర్ (టి) మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రైవేట్ పాఠశాలలో మంగళశారం స్వాతత్ర్య దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లలిత, జెండా ఆవిష్కరించారు. సివిల్ కోర్టు న్యాయమూర్తి రవి కోర్టు ఆవరణలో జెండాను ఆవిష్కరించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో సర్పంచ్‌లు ఘనంగా స్వాతంత్ర దినోత్సవం వేడుకలు జరిపారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ శాఖ ఆర్ఐ మోబిన్ ఉత్తమ అవార్డు తీసుకోవడం జరిగింది.



# మండలంలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను తలమడుగు మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలలలో, యువజన సంఘాలు, యూత్ సభ్యుల నడుమ ఘనంగా నిర్వహిచారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో మండల బీఆర్ఎస్ పార్టీ శాఖ ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజ్‌మోహన్ జెండాను ఎగురవేశారు. అలాగే తలమడుడు మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జాతీయ జెండాను ఎగుర వేసి, విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. రూ.40వేలతో 100 మంది విద్యార్థులకు శూలను (పుట్లు) ఇటీవలే ప్రదానం చేసిన గ్రామ పెద్ద శ్రీనివాస్‌రెడ్డిని పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, ఎంపీటీసీ చంటి, ఎంపీపీ కళ్యాణం లక్ష్మీ రాజేశ్వర్, జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, ఎంపీడీఓ రమాకాంత్, తహసీల్దార్ రాజమోహన్, సొసైటీ చైర్మన్ దామోదర్‌రెడ్డి,




నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, వెంకటేష్, అబ్దుల్లా, సునీతారెడ్డి, ప్రకాష్, గంగాధర్, ప్రధానోపాధ్యాయులు వినోద్‌రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ గంగన్న, మండల అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన తహసీల్దార్



**జైనథ్, ప్రభాతవార్త:**
77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జైనథ్ మండల తహసీల్దార్ కార్యాలయంలో మండల తహసీల్దార్ శ్యాంసుందర్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మార్శెట్టి గోవర్దన్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు నర్సన్ లింగారెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ రాజేశ్వర్ రాథోడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి గజానన్‌రావు, మండల పంచాయతీ అధికారి వెంకటరాజ్, మండల వ్యవసాయాధికారి వివేక్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్, సీనియర్ అసిస్టెంట్ రాందాస్ పాల్గొన్నారు. అనంతరం తహసీల్దార్ విద్యార్థులకు పెన్నులు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు.

## రెపరెపలాడిన మూడు రంగుల జెండా



**బేల, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాల్లో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వేణుగోపాల్ జెండాను ఎగురవేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ వనిత గంభీర్‌ఠాక్రే, అదేవిధంగా బేల ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్ వంశీ జెండాను ఎగురవేశారు. గ్రంథాలయంలో హనుమాన్, పోలీసు స్టేషన్‌లో ఎస్సై డి.రాధిక, వెటర్నరీ ఆస్పత్రిలో డాక్టర్ హరీష్, ఫారెస్ట్ కార్యాలయంలో నగేష్, కరెంట్ ఆఫీస్‌లో ఏఈ సంతోష్ జెండాను ఎగరవేశారు. అదేవిధంగా బేల గ్రామ పంచాయతీలో సర్పంచ్ వట్టిపల్లి ఇంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భబన్ బాటియా, బేల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కోలా నర్సిములు, వివిధ గ్రామాలలో పాటన్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ ఫైజుల్ల ఖాన్ జెండాను ఎగురవేశారు. బీజేపీ కార్యాలయంలో బీజేపీ మండల అధ్యక్షులు నిక్కం దత్తు జెండాను ఎగరవేశారు. వివిధ ప్రయివేట్ పాఠశాలలలో, కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఎం. దినేష్ జెండాను ఎగరవేశారు.

## పుట్టిన రోజు వేడుకలను ఆదర్శంగా జరుపుకోవాలి

-మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం కార్యకర్తగా పని చేస్తున్న రాజేష్ పుట్టిన రోజు సందర్భంగా రిమ్స్ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ ప్రారంభించారు. అలాగే యువ నాయకులు జోగుమహేందర్ పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం చైర్మన్ శాలువాతో వారిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో చిన్న పటేల్, శివకుమార్, సాయి, ఇబ్బు, వాఘ్మారే ప్రశాంత్, హరీశ్; రఘు పాల్గొన్నారు.

## హిందువులందరూ ఏకం కావాలి

-బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
హిందువులందరూ ఏకం కావాల్సిన అవసరం వచ్చిందని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ అన్నారు. మంగళవారం ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ హిందవులకు రక్షణ ఇవ్వలేకపోతుందన్నారు. హిందువుల మీద ఎలాంటి దాడి జరిగినా పట్టించుకోకుండా దాడులకు పాల్పడిన వారికి మద్దతును ఇస్తుందన్నారు. ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా కూడా దాడి చేయడానికి వారికి కత్తులు ఎక్కడ నుంచి వస్తున్నాయి..! బీఆర్ఎస్ పార్టీ, పోలీసు యంత్రాంగం దీనిపై చర్యలు తీసుకోకపోవడం వల్లే రోజు రోజుకు ఇలాంటి సంఘటనలు ఆదిలాబాద్‌లో పెరిగిపోతున్నాయన్నారు. హిందు అమ్మాయిలను ఇబ్బంది పెడుతున్న ఆకతాయిలను సముజాయించే ప్రయత్నంలో ఉన్న పూర్వ ఏబీవీపీ కార్యకర్త బొడిగం రవికాంత్, మల్లికార్జున్, నరేష్‌లపై ముజ్జు, పజు అనే దండుగులు కత్తులతో దాడికి ప్రయత్నం చేశారని తెలిపారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎస్సై ధనశ్రీ



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
తలమడుగు మండల పోలీస్ స్టేషన్ కార్యాలయం ఎదుట మండల ఎస్సై ధనశ్రీ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. సాయుధ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గౌరవ వందనాన్ని పతాకానికి అందిస్తూ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడారు. మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్య రావడానికి కారణం ఎందరో మంది మహనీయుల ప్రాణత్యాగమని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో ఏఎస్సై సురేందర్, గోపాల్, ప్రహ్లాద్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**లక్షెట్టిపేట, ప్రభాతవార్త**
మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేటలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించుకున్న ప్రజలు, మండల కేంద్రములోని ఊత్కుర్ చౌరస్తాలో ఎమ్మెల్యే దివాకర్ రావు బిఆర్ఎస్ పార్టీ శ్రేనులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించగా, మండల పరిషతన కార్యాయలం, తహసీల్దారన కార్యాలయం, ఆబ్కారిశాఖ, మున్సిపల్ కార్యాయలం, పోలీస్ స్టేషన్ అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరణ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎందరో త్యాగదనుల కృషి వల్ల మనకు బానిస సంకెళ్ళు తొలగి స్వాతంత్ర్య సిద్ధించిందని ఆ మహనీయుల మరువకూడదని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు కలలు కన్న భారతావని కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ఆదిలాబాద్ వార్త

## నేరడిగొండలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**నేరడిగొండ, ప్రభాతవార్త:**
మండలంలో 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నేరడిగొండ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఎంఈఓ భూమారెడ్డి కార్యాలయంలో జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఐకేపీ కార్యాలయంలో ఐకేపీ సభ్యులతో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తనంతరం ఎంపీపీ కార్యాలయం ఎదుట ఎంపీపీ రాథోడ్ సజన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎంఆర్ఓ కార్యాలయంలో ఎంఆర్ఓ సంతోష్‌రెడ్డి పతాకావిష్కరణ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అందరికీ శుభాకాంక్షలు తెలిపారు ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఎలేటి రాజశేఖర్‌రెడ్డి, ఎలేటి చంద్రశేఖర్‌రెడ్డి రూ.5వేలు బహుమానం అందించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇదే రీతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమానం అందించడం పట్ల ఎంఈఓ భూమారెడ్డి సంతోషం వ్యక్తం పర్చారు. మండలంలో జాతీయ పతాక్కా ఆవిష్కరలో జడ్పీటీసీ అనిల్ జాదవ్, ఎంపీపీ సజన్ రాథోడ్, ఎంపీడీఓ అబ్దుల్ సమాద్, ఆర్ఐ నాగురావ్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ శివారెడ్డి, సర్పంచ్‌పెంట వెంకట రమణ, ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, వీడీసీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ దావుల భోజన్న, వడూర్ ఎంపీటీసీ పండరి, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**నేరడిగొండ, ప్రభాతవార్త:**
మండలంలోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద, అంతేకాకుండా మహారాజుల కాలనీ బోర్డు దగ్గర జెండా కార్యక్రమం నిర్వహించారు. ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మహారాజుల కాలనీలో బోర్డు దగ్గర, ధర్మమ సమాజ్ పార్టీ నాయకులు గాజుల అంజయ్య జాతీయ పతకాన్ని ఎగురవేశారు. ఈకార్యక్రమంలో గాజుల శ్రీకాంత్, సతీష్, గంగయ్య, రామయ్య, శంకర్, రాజయ్య, కార్తీక్, లక్ష్మణ్, రాజు, గంగాధర్, రౌట్ల రాజేశ్వర్, రత్నయ్య, నక్క మహేందర్, మద్దెల ఆడెల్లు, సతీష్, సోను, ప్రితం పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎంపీపీ

**జైనథ్, ప్రభాతవార్త:**
77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జైనథ్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మార్శెట్టి గోవర్ధన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు సర్సన్ లింగారెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి గజానన్‌రావు, మండల తహసీల్దార్ శ్యాంసుందర్, మండల పంచాయతీ అధికారి వెంకటరాజు, మండల వ్యవసాయాధికారి వివేక్ పాల్గొన్నారు.



# రామగుండం పోలీస్ కమీషనరేట్‌లో త్రివర్ణ పతాకా ఆవిష్కరణ

**-77వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సిపి రెమా రాజేశ్వరి**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

మంగళవారం రామగుండం కమీషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి స్వాతంత్ృత దినోత్సవాన్ని పురస్కరించుకొని సాయుధ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గౌరవ వందనాన్ని పతాకానికి అందిస్తూ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ఈ నూతన కమీషనరేట్ పోలీస్ కార్యాలయ భవనం ప్రారంభం చేసిన తర్వాత స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకోవడం ఇదే మొదటిసారి భిఇష్యత్తులో కూడా ఈ కమీషనరేట్‌లో పని చేయబోయే అధికారులు కూడా చాలా గొప్పగా పని చేస్తూ వాళ్ల వృత్తి వ్యక్తిగత జీవితంలో మంచి విజయం సాధించాలని, గొప్ప పురోగతి పొందాలని ఈ సందర్భంగా కోరుకుంటున్నాని సిపి తెలిపారు. కమీషనరేట్ పరిధిలో పని చేస్తున్నటువంటి ప్రతి ఒక్క అధికారికి క ఊడా వృత్తి నిబద్ధతతో, మంచి అభిరుచితో పనిచేస్తున్నారు ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికి కూడా క్రమశిక్షణతో సమాజానికి, ప్రజలకు సేవ చేయాలనే మంచి స్ఫూర్తితో కష్టపడి చాలా బాగా పనిచేస్తున్నారని అందరికి అభినందనలు తెలిపారు. ఈ రోజు మనకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నుంచి మన యొక్క అభివృద్ధి చూస్తే ఒక వ్యక్తి యొక్క అభివృద్ధి ఎలాగో ఉందో దాన్ని బట్టి దేశ అభివృద్ధి ఉంటుందన్నారు. ప్రతి ఒక్క వ్యక్తి వ్యక్తిగత బాద్యత తీసుకొని ప్రతి ఒక్కరూ శారీరకంగా, మానసికంగా బాగుండాలని ఆరోగ్యం గురించి జాగ్రత్తలు వహించాలని వృత్తి పరమైన అభివృద్ధి, సంతోషంను జీవితంలో బాగం చేసుకోవాలి, పోలీస్ శాఖలో ఎంపిక కాబడి యూనిఫామ్ వేసుకుఅన్నక మన జీవన విధానం మారిపోతుందది. వ్యక్తిగత జీవితంలో చాలా త్యాగాలు చేస్తూ ఈ శాఖలో పనిచేస్తాం. పోలీస్ శాఖో ఉన్న ప్రతి ఒక్క అధికారి వ్యక్తిగత వృత్తిపరమైన నైపున్యం అభివృద్ధ చేసుకుని పని చేయాలని తెలిపారు. కొత్తగా వృత్తిలో చేరిన అధికారులు,సిబ్బంది ఎంబీఏ, ఏంసీఏ చదివిన వాళ్లు చాలామంది ఉన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ విధులు నిర్వహించాలన్నారను. ఎందరో మహానుభావుల త్యాగఫలమే ఈ రోజు మందమర్రి స్వేచ్ఛగా, స్వతంత్రంగా జీవిస్తున్నామని, మహానుభావుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి చాలా మంది పిల్లలు,



కుటుంబ సభ్యులు వచ్చారు. వారినుద్దేశించి భారతదేశానికి స్వాతంత్ర్యం రావడానికి కారణం ఎందరో మహనీయుల ప్రాణత్యాగం చేశారని తెలియచేశారు. 2022వ సంవత్సరంలో విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచన 25 మంది సిబబనందికి కఠిన సేవా పతకం-01 అంత్రిక్ సురక్ష పతకాలు-03, అతి ఉత్ కృష్ణ పతాకాలు-18, ఉత్ కృష్ణ పతకాలు-03, సీపీ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ రియాజ్ హుల్ హాక్, గోదావరిఖని ఏసీపీ తులా శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ వెంకటేశ్వర్లు, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి, ఏఆర్ ఏసీపీ సుందర్ రావు, స్పెషల్ బ్రాంచ్ సిసి ఆర్బి, టాస్క్‌ఫోర్సు ఇన్స్‌పెక్టర్స్, సిఐలు, ఆర్ఐలు, సిపిఓ, ఏఆర్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

బెల్లంపల్లి, ప్రభాతవార్త



బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో 77వ భారత స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత చేతుల మీదుగా జెండా ఆవిష్కరించడమైనది. అనంతరం తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాయ్స్ స్కూల్ కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్సీలో 77వ భారత స్వాతంత్ర్య దినోత్సవము వేడుకల సందర్భంగా బృహత్ హరిత మహోత్సవంలో భాగంగా బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్న్య ముఖ్యఅతిథిగా విచ్చేసి వారి చేతుల మీదుగా మొక్కలు పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేతా-శ్రీధర్,కమీషనర్ సమ్మయ్య, వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు, మెప్మాసిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజేపి ఆధ్వర్యంలో మండలంలో భారీ బైక్ ర్యాలీ



జన్నారం, ప్రభాతవార్త

జన్నారం మండల కేంద్రంలో అలాగే గ్రామాల్లో మంగళవారం బిజేపి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని పలు మండలాల బిజేపి నాయకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దస్తురాబాద్ మండల కేంద్రం నుండి జన్నారం మండలం వరకు సుమారు 25 కిలోమీటర్ల మేర భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖానీపూర్ అసెంబ్లి నాయకులు అజ్మీర హరినాయక్, జన్నారం మండల అధ్యఓఉలు గోలిచంద్, దస్తురాబాద్ మండల్ అధ్యఓఉలు కోడిమల్ల లక్ష్మణ్, కడెం మండల అధ్యక్షులు ధర్మజి కృష్ణయ్య, ఖానాపూర్ మండల అధ్యక్షులు టేకు ప్రకాష్, పెంబి మండల అధ్యక్షులు తులాల సదాశివ్, బిజైవైఎం మండల అధ్యక్షులు ముదుగు ప్రవీణ్, ఎస్టి మోర్చా నాయకులు గోడ తిరుపతి, తిమ్మాపూర్ ఎంపిటిసి వెంకటస్వామి, బిజేపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జన్నారం పట్టణంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జన్నారం, ప్రభాతవార్త

మండల కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పట్టణంలోని రాఘవేంద్ర లిటిల్ హాన్స్ హైస్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు. చిన్న పిల్లలు ర్యాలీలో వివిధ వేషాధారణలు, కోలాట నృత్యాలతో చూపరులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధాడి సరెజనా రవీందర్, జెడ్పీటీసీ పాఠశాల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్, పాఠశాల డైరెక్టర్ ఎర్ర నరేష్, కరస్పాండెంట్ ఎర్ర సంపత్, ప్రిన్సిపల్ శ్రీనివాస్, ప్రోగ్రాం ఇంచార్జీ కార్తీక్, ఇంచార్జీలు, ఉపాధ్యాయులు, విధ్యార్థులు తల్లితండ్రులు పాల్గొన్నారు. జన్నారం పట్టణంలో వివిధ వ్యాపార సంఘాల నాయకులు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ప్రభుత్వ కార్యాయలలో కుల సంఘాల ఆశ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.



## మందమర్రి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు



మందమర్రి, ప్రభాతవార్త

మందమర్రి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రెస్ క్లబన అధ్యక్షుడు గజ్జల రామచందర్ జాతీయ జెండాను ఎగురవేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమంది ప్రాణత్యాగాల ప్రతిఐలమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్య ప్రతి ఒక్కరు దేశం పట్ల విధేయత కలిగి ఉండాలని సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించడమే విలేకరి ఒక బాధ్యత అని భారతదేశానికి రక్షణలాగా సైనికులు ఎలా పనిచేస్తారు. సమాజానికి విలేకరి కూడా ఒక రక్షకుడు అని అన్నారు. ఈ సందర్భంగా కార్గిల్ యుద్ధంలో పోరాడిన యుద్ధ వీరుడు రిటైర్డ్ సైనికుడు రాజేష్ పిహ్వాల్‌ను మందమర్రి ప్రెసన క్లబ్ సభ్యులు పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరిచండం జరిగింది.

## మందమర్రి పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



మందమర్రి, ప్రభాతవార్త

77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మందమర్రి మార్కెట్ ప్రాంతంలో చెన్నూర్ నియోజకవర్గం నాయకులు పీసీసీ మెంబర్ నూకల రమేష్ మందమర్రి పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్‌సాగర్ రావు ముఖ్య అతిథిగా హాజరు అయి జాతీయ పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో నాయకులు చేసిన ప్రాణ త్యాగాలను స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా, పట్టణ, యువజన విభాగం మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జన్నారం మండలంలో ఘనంగా స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు



జన్నారం, ప్రభాతవార్త

జన్నారం మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా జరుపుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం రోజున మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలోని ప్రభుత్వ కార్యాయాలలో, ప్రైవేటు కార్యాలయాలలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పంద్రాగస్టు పండగను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని తహాసీల్దార్ కార్యాలయంలో తహాసీల్దార్ వనజారెడ్డి, ఎంపిడిఓ కార్యాయలంలో ఎంపీపీ మాదడి సరోజన, పోనకల్ గ్రామపంచాయతీలో సర్పంచ్ జక్కు భూమేష్, మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ సిపతి పద్మ బుచ్చన్న, జన్నారం పిఏసిఎస్‌లో చైర్మన్ శీలం రమేష్, అదేవిధంగా స్నేహయూత్ అసోసియేషన్ ట్రాలీ యూనియన్ అసోసియేషన్, హమాలి సంఘం, పలువురు సంఘాల నాయకులు, పలు గ్రామాలలోని గ్రామపంచాయతీలలో ఆయా గ్రామాల సర్పంచులు జాతీయ జెండాను ఆవిష్కరించి అహర్నిశలు పోరాడి దేశానికి స్వాతత్త్ర్యం తెచ్చిన మహానుబావులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమాంలో జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖరన, ఎంపీటీసీల ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు రియజోద్దిన్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు జాడి గంగధర్, వైస్ ఎంపీపీ సూతరి వినయ్, మున్ను, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపసర్పంచులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 77 మొక్కలు నాటిన సర్పంచ్ జక్కు భూమేష్

జన్నారం, ప్రభాతవార్త

77వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని పోనకల్ గ్రామ సర్పంచ్ జక్కు భూమేష్ గ్రామ పంచాయతీ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించి 77 మొక్కలను కూడా నాటారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మేరీ మాటీ మేరీ దేశ్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని గ్రామపంచాయతీ ఆవరణలో 77 వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్క ఏపుగా పెరిగే వరకు మొక్కలకు నీరు పోసీ కాపాడాలని గ్రామ పంచాయతీ సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో రేగొండ రాహుల్, వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెపరెలాడిన మువ్వన్నెల జెండా

**కాగజ్‌నగర్, ప్రభాతవార్త :**

కాగజ్‌నగర్ పట్టణంలో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, గాంధీచౌక్, సర్‌సిల్క్ ఏరియాలో, ఓల్డ్‌కాలనీలోని ఎగ్బాల్ పాఠశాలలో, ఓల్డ్ కాలనీ చౌరస్తాలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, వ్యవసాయమార్కెట్ కార్యాలయంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదే విధంగా ప్రజా కార్యాలయంలో మాజీ కౌన్సిలర్ ఈర్ల విశేశ్వర్‌రావు, పద్మశాలీ భవనంలో పట్టణ అధ్యక్షుడు దాసరి వెంకటేష్, విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో సీనియర్ విశ్రాంతి ఉద్యోగి



ఆర్. వెంకటయ్య జాతీయ పతానాన్ని ఆవిష్క రించారు. అదే విధంగా ఆయా పాఠశాలలు, కళాశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఓల్డ్ కాలనీ యూత్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పాల్గొని గెలుపొందిన విజే తలకు బహుమతులు అంద జేశారు. కాంగ్రెస్, బీఎస్పి, బీజేపితో పాటు ఆయా పార్టీ, సంఘాల్లో జాతీయ జెండాను ఆవిష్క రించారు. ఆయా కార్యక్రమాల్లో కాగజ్‌నగర్ మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ రాచకొండ గిరీష్‌కుమార్, బీఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు వరప్రసాద్, కౌన్సిలర్లు , నాయ కులు, ప్రజా ప్రతినిధులు, అధి కారులు, ఆయా పార్టీల నాయకులు, కార్య కర్తలు, పాల్గొ న్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**-జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్**

**-ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేత**

**-భారీ జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే**

**-వివిధ శాఖల స్టాళ్ల పరిశీలన**

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలో పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్ట హాసంగా జరిగాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పండుగ వాతావరణంలో కార్యక్రమాలు కొనసాగాయి. ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్క రించారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా సాధించిన ప్రగతి నివేదికను వివ రిస్తూ ప్రజల నుద్దేశించి ప్రసంగి ంచారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. వివిధ పథకాల కింద మం జూరు చేసిన ఆర్థిక సాయాన్ని లబ్దిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. అంతకు ముందు ఆదిలాబాద్ పట్టణంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్ ప్రాంగణంలో 15 అడుగుల భారీ జాతీయ జెండాను జిల్లా కలెక్టర్, ఆదిలాబాద్ ఎమ్మె ల్యేలతో కలిసి ఆవిష్కరించారు. కలెక్టరేట్,



కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు నోటు బుక్ పంపిణీ చేశారు. ఈవేడుకలలో జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి, అదనపు కలెక్టర్లు కుష్బూ గుప్తా పాల్గొన్నారు.

# బెల్లంపల్లి సిఓఈలో ఘనంగా బృహత్ హరితోత్సవం

**-ప్రారంభించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య**

**బెల్లంపల్లి, ప్రభాతవార్త**

పచ్చని మొక్కలు, అధికారుల, రాజకీయ నాయకుల కోలాహలం, పిల్లల చప్పట్లు వెరసి బెల్లంపల్లి సిఓఈ ఆవరణ పండగ వాతావరణాన్ని సంతరించుకుంది. 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సోమవారం తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ బెల్లంపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బృహత్ వనమహోత్సవం పండగలా సాగింది. మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేత, వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, కమీషనర్ సమ్మయ్యల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన ఈ హరితహారం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యకు సిఓఈ ప్రిన్సిపాల్ ఐనాల సైదులు స్వాగతం



పలికారు. అనంతరం మున్సిపల్ కౌన్సిలర్ సిబ్బందితో ఎమ్మెల్యే మొక్కనాటి బృహత్ హరిత హారాన్ని ప్రారంభించారు. ఆవరణలో ప్రత్యేకంగా తయారు చేసిన స్థలంలో ఒక్కో విద్యార్థి మొక్క నాటుతుంటే ఎమ్మెల్యే వారితో కలిసి మొక్కలు నాటుతూ వారిలో హరితహారం స్ఫూర్తిని నింపారు. ఆయన వెంట మున్సిపలన కమీష నర్ సమ్మయ్య, ప్రిన్సిపాల్ సైదులు, మున్సిపాల్ సిబ్బంది, ఉపాధ్యాయులు కూడా ఉత్సా హంగా మొక్కలు నాటారు. అందులో భాగంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవం రోజున గొప్ప కార్యాన్ని బెల్లంపల్లి మున్సిపాలిటీ 3వేల మొక్కలు నాటే లక్ష్యంతో బృహత్ వనమ హోత్సవాన్ని సిఓఈలో నిర్వ హించడం అభినందనీయమన్నారు. సిఓఈలో ప్రిన్సిపాల్ ఐనాల సైదులు ఈ సందర్భంగా హరితహారంలో సిఓఈలో నాటిన మొక్కల వివరాలను తెలిపారు. విద్యార్థులు ఒక్కొక్కరు పది మొక్కలను దత్తత తీసుకొని సమీక్షిస్తున్న విధానాన్ని వివరించగా ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేత, వైస్ బత్తుల సుదర్శన్, కౌన్సిలర్ షేక్ ఆస్మా యూసుప్, మాటూరి మధు, రాంనాయకన, సురేష్, మున్సిపలన కమీషనర్ సమ్మయ్య, సిఓఈ ప్రిన్సిపాలన ఐనాల సైదులు, వైస్ ప్రిన్సిపాల్ కె.రాజ్ కుమార్, మున్సిపాల్ సిబ్బంది సునీల్, రామస్వామి, రాజు, ఉపా ధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎందరో మంది మహనీయుల ప్రాణ త్యాగాల ఫలితమే స్వతంత్ర భారతం

**- జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి**

**- జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ**

**- క్యాంపు కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ**

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

మంగళవారం స్థానిక జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా త్రివర్ణ



పతాకాన్ని ఆవిష్కరించి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. సాయుధ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గౌరవ వందనాన్ని పతాకానికి అందిస్తూ జాతీయ పతాకాన్ని ఆవిష్క రించడం జరిగింది. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లా డుతూ భారత దేశానికి స్వాతంత్ర్య రావ డానికి కారణం ఎందరో మంది మహనీయుల ప్రాణ త్యాగమని గుర్తు చేశారు. ఈకార్య క్రమంలో సీసీ దుర్గం శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మురళి, నవీన్, కార్తీక్, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై అన్వర్ ఉల్ హక్, అసోసియేషన్ అధ్యక్షులు పెంచాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :**



కాగజ్‌నగర్ పట్టణంలోని ద్వారకానగర్‌లో గల శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల సమితి అధ్యక్షులు డాక్టర్ టి.దామోదర్ రావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ త్యాగధనుల పుణ్యఫలం స్వాతంత్ర్యమని స్వాతంత్ర్య దినోత్స ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. నాయకుల వేషధారణ, భక్తి గీతాలు సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. అనంతరం ఇదే పాఠశాలలో 2013 సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులైన ఇప్ప ప్రశాంత్ బృందం పాఠశాలకు కంప్యూటర్, సౌండ్ సిస్టంను బహుకరించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బంక శివ, ప్రధానాచార్యులు భవాని, రోజారమణి,, ధనలక్ష్మి, శ్రావణి, కిరణ్ జిల్లా సభ్యులు ప్రబంధకారిణి సభ్యులు, పూర్వ విద్యార్థులు, పూర్వ పోషకులు, ఆచార్య బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఎగుర వేసిన ఐటీడీఏ పీఓ చాహత్ బాజ్‌పాయ్

**ఉట్నూర్, ప్రభాతవార్త:**



ఉట్నూర్ ఐటీడీఏ ప్రాంగణంలో 77వ భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉట్నూర్ ఐటీడీఏ అధికారులు పీఓ చాహత్ బాజ్‌పాయ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో డీడీ దిలీప్‌కుమార్, ఎంపీపీ పంద్రా జైవంత్‌రావు, ఉమ్మడి జిల్లా బీఆర్‌ఎస్ పార్టీ నాయకురాలు సుమన్‌బాయి, జడ్పీటీసీ రాథోడ్ చారులత, తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

# స్వాతంత్ర్య సమరంలో వీరమరణం పొందిన త్యాగధనులను స్మరిద్దాం

**కుమ్రం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త :**



ఎందరో మహానుభావులు తమ విలువైన జావితాలను, ప్రాణాలను త్యాగం చేయడం వల్లే దేశానికి స్వాతంత్రం లభించందని ఆ మహనీయులను స్మరించుకుందామని జిల్లా ఎస్పీ సురేష్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎంతో మంది త్యాగధనుల పుణ్యఫలం, ఆవిశ్రాంత పోరాటాల తర్వాత స్వాతంత్రం సిద్ధించిందని గుర్తు చేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు చాకెట్లు, మిటాయిలు పంచారు. తదానంతరం జిల్లాలో విధుల పట్ల ఉత్తమ ప్రతిభ కనబర్చిన 28 మంది పోలీసులకు ఎస్పీ ప్రశంస పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) అచ్చేశ్వర్‌రావు, ఆసిఫాబాద్ డీఎస్పి శ్రీనివాస్, కాగజ్‌నగర్ డీఎస్పి కరుణాకర్, సీఐలు, ఆర్ఐలు, ఆర్‌ఎస్ఐలు పాఠశాల విద్యార్థులు, డీపిఓ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.